రైతు వివరాలను సేకరిస్తున్న మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్

ప్రతి రైతుకూ రుణమాఫీ

మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 29: అర్హులైన ప్రతి రైతుకూ రుణ మాఫీ అయ్యేలా వివిధ గ్రామాల్లో రైతుల నుంచి సమగ్ర వివరాలను సేకరిస్తున్నామని ఫరూఖ్‌నగర్ మండల వ్యవ సాయాధికారి నిశాంత్‌కుమార్ తెలిపారు. మండలంలోని హాజిపల్లి, కిషన్‌నగర్ గ్రామాల్లో గురువారం రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల వివరాలు, ఫొటో, ఆధార్ వివరాలను సేకరించి ప్రభుత్వం రూపొందించిన ఆన్‌లై న్‌లో నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామాల్లో పర్య టించి రుణమాఫీ అందని రైతుల వివరాలు, ఫొటో, ఆధార్ వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తేజ్‌కుమార్, గోవర్ధన్, రాంబాబు, ప్రణీత, నాయకులు శ్రీనివాస్, సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, గ్రామస్తులు రామప్ప, మధు, విష్ణు, నవీన్, శివకుమార్, శివరాజ్, చెన్నయ్య పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

మొయినాబాద్, ఆగస్టు29 : రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అవుతుం దని చేవెళ్ల ఏడీఏ సురేష్‌బాబు అన్నారు. రుణమాఫీ కాని రైతులకు సంబంధించి రేషన్ కార్డులు లేని రైతులను కుటుంబ నిర్ధారణ కోసం వ్యవసాయ అధికారులు గ్రామాల్లో కుటుంబ సర్వే చేపడుతున్నారు. గురువారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో రేషన్ కార్డులు లేని రైతులను కుటుంబ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ సురేష్‌బాబు మాట్లాడుతూ రేసన్ కార్డులో పేరు లేకుంటే సర్వే చేసిన తరువాత కుటుంబ సభ్యుడిగా నిర్ధా రణ జరుగుతే అట్టి వారికి రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ, ఏఈవోలు కుమార్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో రైతుల వివరాల సేకరణ

మంచాల : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంచాల వ్యవసాయ అధికారి మాధవీ లత అన్నారు. గురువారం మంచాల మండల కేంద్రంలోని రైతు వేది కలో రుణమాఫీలో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం రేషన్ కార్డు లేని రైతుల వివరాల సర్వేను అధికా రులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లా డుతూ వ్యవసాయ శాఖ జిల్లా ఉన్నత అధికారుల లిస్ట్ ప్రకారం సర్వే నిర్వహించి అర్హులైన వారందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధి కారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

కడ్తాల్ (తలకొండపల్లి), ఆగస్టు 28: సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుం తల గ్రామంలో... ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, కామినేని దవాఖాన సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 216 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు వైద్యులు అఖిల్, అనిల్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సువర్ణజనార్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, నాయకులు బాలకుమార్‌గౌడ్, గిరి, బ్రహ్మచారి, శేఖర్, తిరుపతిరెడ్డి, మధు, మల్లేశ్, పర్వతాలుయాదవ్, యాదిలాల్, లక్ష్మణ్, దేవూలానాయక్, పాండు, పవన్, సాయినాథ్, కృష్ణ పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, ఆగస్టు 29: ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొం దించుకోవాలని సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ గ్రామ దేవత పోచమ్మతల్లి ఆలయంలో బోనాల ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆయన పూజలు చేసి మాట్లాడారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల నృత్యాలు అలరించాయి. అనం తరం ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, సభ్యులు రాములు, మల్లేశ్‌గౌడ్, ఆంజనేయులు, యాదయ్యగౌడ్, హన్మానాయక్, బాలయ్య, రాములు, వెంకటేశ్, రామచందర్‌నాయక్, యాదయ్య, లాయక్‌అలీ, కృష్ణయ్య, వెంకటయ్య, శ్రీశైలం, చంద్రయ్య, రాజు, అశోక్‌రెడ్డి, రవి, శేఖర్, శివ, అర్చకుడు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల బహూకరణ

బెంచీలు బహూకరిస్తున్న మాజీ సర్పంచ్

ఇబ్రహీంపట్నంరూరల్, ఆగస్టు 29 : ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దండుమై లారం మాజీ సర్పంచ్ తాడూరి జనార్దన్‌రెడ్డి అన్నారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ సొంత ఖర్చులతో 100బెంచీలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు నూతనంగా 100బెంచీలు అంద జేసిన జనార్దన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

రుణమాఫీ ముసుగులో రైతు భరోసాకు ఎగనామం

సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, ఆగస్టు 29: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శించారు. గురువారం మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఆచరణకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం వాటిని అమలు చేయడానికి ఆపసోపాలు పడుతుందని ఆరోపించారు. రుణమాఫీపై కొర్రీలు పెడుతూ రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ ముసుగులో రైతు భరోసాకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కల్వ కుర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని తెలిపారు. గిరిజన తండాల అభివృద్ధికి ఎస్టీ సబ్‌ప్లాన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 వేల కోట్ల చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీలు దశరథ్‌నా యక్, వెంకటేశ్, విజితారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు సేవ్యానాయక్, వీరయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు శ్రీనూనాయక్, టీకులాల్‌నా యక్, గణేశ్‌నాయక్, సక్రునాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నైపుణ్య విద్యకు ప్రాధాన్యత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 29 : బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ టెక్నికల్ ఇనిస్టిట్యూషన్‌లో గురు వారం ఓరియంటేషన్ డేను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త రాజ్‌కుమార్, కళాశాల చైర్మన్, కల్వ కుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు. విద్యా ర్థులు క్రమశిక్షణ, నైపుణ్యం కలిగి ఉండేలా తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో కళా శాలల ప్రిన్సిపాల్స్ షేక్ రుస్తుం, నరేంద్రకు మార్, డాక్టర్ పల్టాస్, కళాశాల డైరక్టర్ కసి రెడ్డి రఘోత్తమరెడ్డి, ఏవోలు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ బాలాజీ

పాల్గొన్న ఇంజినీరింగ్ విద్యార్థులు

రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలి

ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ

మొయినాబాద్, ఆగస్టు 29 : వాహనదా రులు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించా లని ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామ రెవె న్యూలోని కేజే రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ విచ్చేసి మాట్లా డారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రతి వాహనదారుడు పాటించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. సిగ్నల్ జంప్ చేయడం, మితి మీరిన వేగంతో వాహనాలను నడిపి తమ విలువైన ప్రాణాలు కోల్పోవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ అంకితమైన భద్రతను పాటించాలని, అప్పుడే సురక్షితంగా గమ్యస్థానానికి చేరు కుంటామని సూచించారు. కార్యక్రమంలో సీఐ కిరణ్, ట్రైనర్ వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నృత్యం ప్రదర్శిస్తున్న చిన్నారులు

షాబాద్, ఆగస్టు 29: షాబాద్ మండల కేంద్రంలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు గ్రూప్ డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల, రెండో బహుమతి కేజీబీవీ పాఠశాల, మూడో బహుమతి మాంటీస్సోరీ పాఠశాలలకు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శ్రీలతారెడ్డి, బజరంగ్‌దళ్ కన్వీనర్ రమేశ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్య క్షుడు ప్రశాంత్, ఉపాధ్యాక్షుడు బోజిరెడ్డి, రంగనాథ్, బీసీసేన జాతీయ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, కుర్మ సంఘం మండల అధ్యక్షుడు పాండు, కార్యదర్శి నారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, నాయకులు సోమశేఖర్, మాణెయ్య, హరీశ్, విజయ్, ధనుష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు

షాబాద్, ఆగస్టు 29: వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డితో కలిసి మండల కేంద్రంలోని పహిల్వాన్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం చేసే స్థలాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...గణేష్ ఉత్సవాలలో భాగంగా చెరువు వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్ల గురించి స్థలాన్ని పరిశీలించడం జరి గిందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తది తరులున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మున్సిపల్ కమిషనర్ వెంకన్న

విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ పావని

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 29: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ పావని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కమల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుం దని, విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదువాలని సూచించారు. కళాశాలలో నిర్వ హించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులను కౌన్సిలర్ అందజేశారు. అనంతరం కళాశా లలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహిం చిన కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు రవిప్రసాద్ మాట్లాడుతూ దేశ భాషాలయందు తెలుగు భాష ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు, అధ్యాప కులు అనురాధ, భారతి, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ సయ్యద్‌నదిరా పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

కడ్తాల్ : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీక రించాలని ఎంపీడీవో సుజాతనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బట్టర్‌పై స్కూల్ మైదానంలో మూడు రోజు లుగా నిర్వహిస్తున్న, జోనల్ స్థాయి ఫ్రీడమ్ కప్ క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. బహుమతి ప్రదానో త్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తెలిపారు. ఈ టోర్నీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జడ్పీహెచ్‌ఎస్ పడకల్, ఆశ్రమ పాఠశాల మైసిగండి జట్లకు ఎంపీడీవో, నిర్వాహకులు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ భీముడునాయక్, పీడీలు సాబేర్, జ్యోతి, రాధ, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కడ్తాల్, ఆగస్టు 29: మండల కేంద్రంలోని సాయి మందిరంలో స్త్రీశక్తి లలితాం బిక భక్త బృందం ఆధ్వర్యంలో... లలితా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠాపన మహో త్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం ఆలయంలో నిర్వహిం చిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు జ్ఞానప్రసూనశర్మ, అర్చ కుడు వెంకటేశ్వరశర్మ, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీని వాస్‌రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, బీచ్చానాయక్, నాయ కులు భాస్కర్‌రెడ్డి, మల్లప్ప, రాములుగుప్తా, హన్మానాయక్, జహంగీర్‌అలీ, యాదగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బీచ్చానాయక్, శేఖర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, ప్రభు లింగం, ఇమ్రాన్‌బాబా, రాములు, మన్యంరెడ్డి, రూప్లానాయక్, భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

మట్టి గణపతులపై అవగాహన కల్పిస్తున్న కళాశాల బృందం

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29 : కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణనాథులను ప్రతిష్ఠించాలని కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ నాగేశ్వర్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, వైస్ ప్రిన్సిపల్ సురేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

తుర్కయాంజాల్, ఆగస్టు 29: మున్సిపాలిటీ పరిధి ఉమర్‌ఖాన్‌గూడలో నెల కొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరతూ కౌన్సిలర్ శ్రీలత అనిల్‌కుమార్ గురువారం విద్యుత్ శాఖ ఇబ్రహీంపట్నం డీఈ యాదగిరికి విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమర్‌ఖాన్‌గూ డలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలి పారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్క రించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి

కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

షాబాద్, ఆగస్టు 29: ఉపాధ్యాయుల సమ స్యల సాధనకు పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యా దవ్, ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల సమావేశం నిర్వహించారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2024-2026వ సంవత్సరానికి గాను షాబాద్ మండల పీఆర్‌టీయూ సంఘం అధ్యక్షుడిగా డేవిడ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా అంజయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా ఖాజపాషా, మహిళా అసోసి యేట్ అధ్యక్షురాలిగా సుశీల, కార్యదర్శిగా సునీత, కార్యదర్శిగా గోవిందలను ఎన్నుకు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్‌యాదవ్, మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యా యులకు 50శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ సాధిస్తామని, ఈహెచ్‌ఎస్ హెల్త్‌కార్డుల కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో మొయి నాబాద్ మండల అధ్యక్షుడు బందయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. నర్సిం హులు, జీహెచ్‌ఏం గోవింద్ పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాష దినోత్సవం

ఆమనగల్లు, ఆగస్టు 29 : పట్టణంలోని లెనోరా ప్రైడ్ హైస్కూల్‌లో పాఠశాల ప్రిన్సి పాల్ అష్రఫ్ ఆచరత్ అధ్యక్షతన గురువారం తెలుగుభాష దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత, రిటైర్డ్ తెలుగు పండితుడు గుర్రం భద్రయ్య విచ్చేసి మాట్లాడారు. ఇందులో భాగంగా తెలుగు ఉపాధ్యాయు రాలు వినోద తెలుగు భాష సౌందర్యాన్ని ప్రదర్శించే అనేక భాష నైపుణ్యాలు మరియు కళా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గుర్రం భద్రయ్యను పాఠశాల ప్రిన్సిపల్ ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాంబాబు విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహిం చారు.

తెలుగు భాషపై పట్టు పెంచుకోవాలి

మొయినాబాద్ : విద్యార్థులు తెలుగు భాషపై పట్టు సాధించాలని చేవెళ్ల గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ వినోలియా అన్నారు. గురు వారం మండల పరిధిలోని తోలుకట్టా గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల కళాశాల/పాఠశాలలో గురు వారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెగులు భాషలో పద్యాలు, పాటలు పాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నిలిచిపోయిన మురుగునీరు

విహరిస్తున్న పందులు

పడకేసిన పారిశుధ్యం

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ఆమనగల్లు, ఆగస్టు 29: ఆమన గల్లు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సమస్యలు విలయతం డావం చేస్తున్నా తమకేమి పట్టనట్టు ఉదాసీనతగా మున్సిపల్ అధికా రులు వ్యవహరిస్తున్నట్లు ఆమన గల్లు మున్సిపల్ ప్రజలు ఆరోపిస్తు న్నారు. మున్సిపాలిటీలో ఏ వార్డులో చూసినా సమస్యలే కనిపి స్తున్నాయి. మున్సిపాలిటీలో ఖాళీ స్థలాల సమస్య కూడా తీవ్రంగా ఉంది. కలుపు మొక్కలు పెరిగి దోమల కేంద్రాలుగా మారుతు న్నాయి. దోమలు విజృంభించి విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతు న్నారు. పబ్లిక్ టాయిలెట్ల సమస్య కూడా తీవ్రంగా ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు మూత్ర విసర్జన ఎక్కడంటే అక్కడే చేస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం పూర్తిగా అడుగంటిపో తుంది. పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ మున్సిపాలిటీల బాధ్యత అయినా, వాటికి సక్రమంగా శుభ్రం చేయ కుండా విస్మరిస్తున్నారు. మురుగు కాల్వల పరిస్థితి దయనీయంగా ఉంది. రోడ్లు కూడా గుంతలమ యంగా మారాయి. పబ్లిక్ నల్లాలు లీకేజ్ వాటర్ వృథాగా పోతు న్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, అధికారులు, మున్సిపల్ పాలకవర్గం ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

డ్రైనేజీ వద్ద వేసిన ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థాలు

ఆమనగల్లు : బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ తదితరులు

మాడ్గుల: నల్లచెరువు గ్రామంలో బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా వెళుతున్న భక్తులు

వైభవంగా బోనాల పండుగ

ఆమనగల్లులో బోనంతో మహిళ

మాడ్గుల, యాచారం, కడ్తాల్, ఆమన గల్లు, మంచాల మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం కుల, గ్రామ దేవతల బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు, మహిళలు బోనాలతో ఊరేగిం పుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పిం చారు. శివసత్తులు, పోతరాజుల విన్యా సాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

-న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, ఆగస్టు 29

కడ్తాల్: చరికొండ గ్రామంలో కాటమయ్య స్వామి బోనాల ఊరేగింపు

యాచారంలో బోనాల ఊరేగింపు

మంచాల: చీదేడులో బోనాలు ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు